

దిలావర్‌పూర్ : కొనుగోలు కేంద్రంలో పేరుకుపోయిన వరిధాన్యం కుప్పలు

# కుప్పలు తెప్పలుగా వరిధాన్యం

- విక్రయించినా అందని నగదు
- ఆందోళనలో రైతన్నలు

దిలావర్‌పూర్ డిసెంబర్ 14 : కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం కుప్పలు కుప్పలుగా పడి ఉన్నాయి. దిలావర్‌పూర్ మండలంలోని 13 గ్రామ పంచాయతీల్లో సహకార సంఘం, ఐకేపీ, నిర్మల్ రైతు సేవా సహకార సంఘం ఆధ్వర్యంలో ఆరు వరిధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రభుత్వం ఏర్పాటు చేసింది. రైతుల వద్ద నుంచి కొనుగోలు చేయాలని ప్రభుత్వ ఆదేశాలు జారీ చేసింది. తేమ శాతం పేరుతో కేంద్రాల్లోనే ధాన్యాన్ని ఉంచుతున్నారు. విక్రయించిన రైతులకు ధాన్యం డబ్బులు సకాలంలో రాకపోవడంతో రైతులు ఇబ్బందులు పడుతున్నారు.

**మండలంలో వరి సాగు విస్తీర్ణం..**

13 గ్రామ పంచాయతీల్లో 6232 ఎకరాల్లో వరి పంటను రైతులు సాగు చేస్తున్నారు. దీని ద్వారా లక్ష 24,640 క్వింటాళ్ల ధాన్యం దిగుబడి వస్తుందని వ్యవసాయ శాఖ అధికారులు అంచనా వేశారు. ఇందులో నుంచి సన్న రకం వరి ధాన్యం 30 వేలకుపై బడి ఉంటుందని అధికారులు అంచనా వేశారు. కాగా ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల ద్వారా దొడ్డు రకం వరిధాన్యం 22,752 క్వింటాళ్లు మాత్రమే కొనుగోలు చేసినట్లు వారు తెలిపారు. మిగితా ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో కుప్పలు తెప్పలుగా పేరుకుపోయింది. దీనికి కారణం వాతావరణంలో వస్తున్న మార్పుల వల్ల సరైన తేమ శాతం రాకపోవడంతో కొనుగోళ్లలో జాప్యం జరుగుతుందని రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

**విక్రయించినా అందని డబ్బులు..**

ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల్లో విక్రయించిన రైతులకు డబ్బులు అందక ఇబ్బందులు పడుతున్నారు. మండలంలోని ఇప్పటి వరకు 30 శాతం ధాన్యం ప్రభుత్వం కొనుగోలు చేసినా 20 రోజులు దాటిన రైతుల ఖాతాల్లో డబ్బులు జమకాక తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని వాపోతున్నారు. వరి ధాన్యం విక్రయించిన దానికి డబ్బులు రాక, ఇటు పెట్టుబడి సాయం అందక నానా తిప్పలు పడుతున్నారు.

**20 రోజుల క్రితం అమ్మినా..**



20 రోజుల క్రితం వరి ధాన్యం ప్రభుత్వ కొనుగోలు కేంద్రంలో విక్రయించిన. ఇప్పటి వరకు పైసల్ మాత్రం రాలేవు. రోజు అధికారుల వద్దకు పోతున్నా. మేము పంపినాం అక్కడి నుంచే డబ్బులు వస్తాయని సార్లు చెబుతున్నారు. యాసంగి పంట సాగు చేసుందుకు డబ్బులు లేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నా. ప్రభుత్వం వెంటనే స్పందించి మా రైతుల ఖాతాల్లో డబ్బులు జమ చేయాలి.

**- నర్సయ్య రైతు**



మక్కజొన్న పంటను పరిశీలిస్తున్న జిల్లా వ్యవసాయశాఖ అధికారులు, శాస్త్రవేత్తలు

## మక్కజొన్న పంటను పరిశీలించిన శాస్త్రవేత్తలు

దిలావర్‌పూర్, డిసెంబర్ 14 : దిలావర్‌పూర్, న్యూ లోలం గ్రామ పరిసర ప్రాంతంలో ఉన్న మక్కజొన్న పంటలను గురువారం జిల్లా వ్యవసాయ శాఖ అధికారులు, శాస్త్రవేత్తలు పరిశీలించారు. ఈ సందర్భంగా మక్కజొన్న పంటకు సోకుతున్న కత్తెర పురుగు నివారణ చర్యలను రైతులకు వివరించారు. అనంతరం మక్కజొన్న పంట ప్రత్యేక శాస్త్రవేత్త నగేశ్ కుమార్ మాట్లాడుతూ రైతులు వ్యవసాయ శాఖ అధికారుల సూచనలు సలహాలు తీసుకొని పంటలను సాగు చేయాలని కోరారు. కత్తెర పురుగు నివారణకు ఇమామెక్టిన్ బెంజోయేట్ మందును పిచికారీ చేయాలని సూచించారు. కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి అంజిప్రసాద్, ఏడీఏ వినయ్ బాబు, ఏవో స్రవంతి, ఏఈవోలు శ్రీవిద్య, లక్ష్మి రైతులు దనే రవి, తదితరులున్నారు.

**న్యూపోచంపాడ్‌లో..**

సోన్, డిసెంబర్ 14 : నిర్మల్ మండలం న్యూపోచంపాడ్ గ్రామంలో మక్కజొన్నలో సోకుతున్న కత్తెర పురుగు నివారణపై రైతులకు మక్కజొన్న పరిశో ధన కేంద్రం శాస్త్రవేత్తలు డాక్టర్ మల్లేశ్, కీటకశాస్త్ర నిపుణులు వాణిశ్రీ పంటలను పరిశీలించి అవగాహన కల్పించారు. జిల్లా వ్యవసాయశాఖ అధికారి అంజిప్రసాద్, ఏడీఏ వినయ్ బాబు, వ్యవసాయ శాఖ అధికారి వసంత్‌రావు, ఏఈవో శ్రావ్య, తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధి అవకాశాలపై అవగాహన

నిర్మల్ టౌన్, డిసెంబర్ 14 : గల్ఫ్ దేశాల్లో ఉపాధి అవకాశాలపై గురువారం ప్రవాసమిత్ర లేబర్ యూనియన్ ఆధ్వర్యంలో అవగాహన సదస్సు నిర్వహించినట్లు నిర్వాహకులు స్వదేశి పరికిపండ్ల తెలిపారు. నిర్మల్ పరిసర ప్రాంతాల నుంచి ఎక్కువగా విదేశాలకు వెళ్లి అక్కడ ఉపాధి అవకాశాలు పొందుతున్నందున వీసాలు, వృత్తి శిక్షణ, వేతనాలు, కాంట్రాక్టు చట్టం, తదితర అంశాలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో నిర్వాహకులు అజరొద్దీన్, మురళి, విద్యాసాగర్, మమత, తదితరులు పాల్గొన్నారు.

## మహిళా ప్రాంగణంలో షీటీంపై అవగాహన




విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్న బృందం సభ్యులు

సారంగాపూర్, నవంబర్ 14 : మండలంలోని చించోలి(బీ) మహిళా ప్రాంగణంలో విద్యార్థినులకు గురువారం షీటీం బృందం సభ్యులు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా షీటీం సభ్యులు మాట్లాడుతూ మహిళలు, యువతులు, విద్యార్థినిలు ఏదైన ఆపద సమయంలో ఉంటే వెంటనే ఫోన్ చేయాలని పేర్కొన్నారు. ప్రభుత్వం మహిళల కోసం 2016లో షీటీంలను ఏర్పాటు చేసిందన్నారు. ఆకతాయిలు అసభ్యంగా ప్రవర్తిస్తే వెంటనే 8712659550 ఫోన్ నంబర్‌ను లేదా 100 టోల్‌ఫ్రీ నంబర్ ఫోన్ చేయాలని సూచించారు.

## దవాఖానను సందర్శించిన విద్యార్థులు

నిర్మల్ టౌన్, డిసెంబర్ 14 : నిర్మల్ జిల్లా కేంద్రంలోని బాలికల జూనియర్ కళాశాలలో ఎంపీహెచ్‌డబ్ల్యూ, ఎంఎల్‌టీ కోర్సు చేస్తున్న విద్యార్థులు స్టడీ టూర్‌లో భాగంగా గురువారం నిర్మల్ వైద్య కళాశాల, దవాఖానను సందర్శిం చారు. డీఐఈవో పరశురాం ఆధ్వర్యంలో విద్యార్థులు దవాఖానలో ఆరోగ్య సేవలు ఎలా నిర్వహి స్తున్నారో అడిగి తెలుసుకున్నారు. ప్రిన్సిపాల్ గంగాధర్, రమణాచారి, ఇంద్రనీల్, రాధ, సంధ్య పాల్గొన్నారు.



దవాఖాన వద్ద విద్యార్థులు

**PUBLIC NOTICE**

All the general public here by informed that **Sri. R. Gajjaram S/o Sayanna, Occ: Business R/o H.No. 1-2-111, Ganesh Nagar, Bhainsa, Mandal: Bhainsa, Dist. Nirmal, Telangana State** intended to deposit his title deeds of the over the property of the house bearing door no. 4-3-3/198 constructed in plots No. 36, 37, 46 & 47 in Sy.No. 346/అ, total admeasuring 1200.00 Sq feet =133.33 Sq yards =111.47 Sq meters situated near to H.No. 4-3-61/12E at Bhainsa, within the municipality Bhainsa Mandal: Bhainsa, Dist. Nirmal, Telangana State which is bounded by East: 20'0 wide road, West 20' 0" wide road, North: Plot Nos. 26 & 27 and South: 20,0" wide road. At present **Sri. R. Gajjaram S/o Sayanna** is intended to create **EQUITABLE MORTGAGE** in favour of M/s. Shriram Finance Ltd., Branch: Nirmal for the purpose of Small & Medium Enterprises loan

As such if any person or persons have any interest or any other right or title over the said property can furnish their objections if any, for the said creation of mortgage, and if they have any claims with regard to title and have any documents related to the said property also can file and furnish the same at my office within a week days time from the publication of this notice. If any objections pertains to the said property raised after the said stipulated time, shall not be entertained and considered. Hence this notice

**Sd/- J.Krishna Mohan Rao,** Advocate
H.No.1-3-458, Shastrinagar, Nirmal
Cell : 99592 98938

## పాఠశాలకు ప్రొజెక్టర్ విరాళం

మామడ, డిసెంబర్ 14 : మండలంలోని పొన్కల్ ప్రాథమిక పాఠశాలకు గురువారం గ్రామానికి చెందిన కాలగిరి గంగారెడ్డి రూ.10వేల విలువైన ప్రొజెక్టర్ విరాళంగా అందజేశారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు కే మహేశ్, ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు మైస అరవింద్, ఉప సర్పంచ్ నరేశ్‌రెడ్డి, మండల కోఅప్షన్ సభ్యులు అజీజ్, రమేశ్, రాజశేఖర్, అజారొద్దీన్, సిబ్బంది తదితరులు ఉన్నారు.

## రైతుబంధు కోసం దరఖాస్తు చేసుకోవాలి

సారంగాపూర్, డిసెంబర్ 14 : మండలంలోని ఆయా గ్రామాల రైతులు ఇప్పటి యాసంగి పంట కోసం రైతుబంధుకు దరఖాస్తు చేసుకోవాలని మండల వ్యవసాయ అధికారి రాజశేఖర్‌రెడ్డి తెలిపారు. పట్టపాస్ బుక్, ఆధార్‌కార్డు, బ్యాంక్ అకౌంట్ బుక్ జిరాక్స్ కాపీలతో పాటు రైతుబంధు దరఖాస్తు ఫారం జతచేసి ఆయా గ్రామాల ఏఈవోలకు అందించాలని సూచించారు.

## వ్యవసాయ క్షేత్రాన్ని సందర్శించిన డీఆర్డీవో

సోన్, డిసెంబర్ 14 : నిర్మల్ మండలంలోని కొండాపూర్ గ్రామ సమీపంలో గల సమీకృత వ్యవసాయ క్షేత్రాన్ని జిల్లా గ్రామీణాభివృద్ధి శాఖ అధికారి విజయలక్ష్మి సందర్శించారు. ఈ సందర్భంగా సిబ్బంది, రైతులకు సమీకృత వ్యవసాయ విధానంపై అవగాహన పెంచాలని తెలిపారు. జిల్లా వ్యాప్తంగా సమీకృత సాగు విధానాన్ని పోత్సాహించేందుకు అన్ని చర్యలు తీసుకుంటున్నామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఏపీడీ గోవింద్‌రావు, సిబ్బంది శోభ, విజయలక్ష్మి, అర్జుబాయి, తదితరులు పాల్గొన్నారు.



వ్యవసాయ క్షేత్రం వద్ద అధికారులు

**BEFORE THE DEPUTY REGISTRAR OF CHITS / ARBITRATOR AT : KARIMNAGAR**

**ARB No. 240 of 2021**

**Between:-**
**M/s. Margadarsi Chit Fund Private Limited.,** Ramagundam. ...Disputant

AND

**B. Rajender & Others** ...Opponents

NOTICE

To,
**O-1 BACHU RAJENDER,** S/o. MALLESHAM, H.No. 5-1-88 & 89, Gandhi Chowk, Nirmal.

Take notice that the above Dispute is filed against you and others for recovery of money. In the past you have been issued summon, but you have failed to receive the same. The above Dispute is posted on **28-12-2023** for your appearance. On that day you have to appear in person at 10-30 am before The Deputy Registrar referred above. Otherwise the case will be decided ex-parte.

Sd/- **DEPUTY REGISTRAR OF CHITS / ARBITRATOR KARIMNAGAR.**